www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 31 డిసెంబర్ 2022 5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - అమలాపురం

నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక అనుమతులు తప్పనిసరి అని జిల్లా ఎస్‌పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి అన్నారు. 2022 సంవత్సరానికి సంబంధించిన నేర సమీక్ష పై శుక్రవారం ఆయన ఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2022లో జిల్లా వ్యాప్తంగా 7925 కేసులు నమోదు అయ్యాయి అని అన్నారు. న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి

2022 సింహావలోకనం

కాలకగమనంలో మరో ఏడాది కొన్ని గంటల్లో కరిగిపోనుంది. కొంత సంతోషాన్ని మరికొంత విషాదాన్ని నింపి వెళ్లిపోబోతోంది. కొందరికి తీపి గుర్తులను మిగిల్చిన మరికొందరికి విషాదాలను విడిచిపెట్టి వెళ్తోంది. 2022 మిగిల్చిన చారికలు కొన్ని....

జనవరి 2022



25వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌ను ముట్టడించిన వేలమంది ఉపాధ్యాయులు

-5న సామర్లకోటలో పోలీసులు వేధింపులు తాళలేక దళిత యువకుడు ఆలపు గిరీష్‌బాబు ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు రోజుల పాటు దళితులు సామర్లకోట పోలీస్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఎట్టకేలకు పోలీసు ఉన్నతాధికారులు కల్పించుకుని దర్యాప్తు చేపటి ఎస్‌ఐను సస్పెండ్ చేశారు.

-10న ప్రొబేషన్ ఖరారు చేయాలంటూ జిల్లా వ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు.

-13న ఎప్పటిలానే కోడిపందేలపై పోలీసులు చేతులెత్తేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 500 బరుల్లో కోడిపందేలను నిర్వహించారు. పలుచోట్ల ఎంఎల్‌ఎలు సైతం ఈ పందేలను తిలకించారు. సంక్రాంతి రోజున కోనసీమల ప్రభల తీర్థం ఘనంగా జరిగింది.

-14న భోగి మంటల్లో పిఆర్‌సి ప్రతులను దహనం చేసి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిరస తెలిపారు.

-18న పిఆర్‌సికి వ్యతిరేకంగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉద్యోగులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యమించారు. నిరసన ర్యాలీలు, ధర్నాలు, మానవహారాలతో హోరెత్తించారు.

-25న వేలమంది ఉపాధ్యాయులు కాకినాడ కలెక్టరేట్‌ను ముట్టడించారు.

ఫిబ్రవరి 2022



నిరసన వ్యక్తం చేస్తున్న ఆశా వర్కర్‌ను అరెస్టు చేస్తున్న మహిళా పోలీసులు

-2న తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో దొడ్డిలో జీలుగుకల్లు తాగి ఐదుగురు గిరిజనులు మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

-7న కాకినాడ లో సిఐటియు ఆధ్వర్యంలో ఆశాలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలో 210 మందిని అరెస్ట్ చేశారు. నలుగురిపై కేసులు నమోదయ్యాయి. సుమారు నాలుగున్నర గంటలపాటు ఈ నిరసన కొనసాగింది.

-20న సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు కదం తొక్కారు. కలెక్టరేట్ వద్ద 4 గంటలకు పైగా ఎండలోనే బైఠాయించారు.

-22న విద్యారంగ సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జాతా జరిపారు.

-24న ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి దిగింది. సైనిక స్థావరాలే లక్ష్యంగా 13 నగరాల్లో దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో రెండువైపులా 100 మంది మృతి చెందారు. తూర్పుగోదావరి జిల్లాలో పలువురు విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఉక్రెయిన్‌కు వెళ్లారు. దీంతో ఆయా విద్యార్థుల కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి.

మార్చి 2022



మార్చి 9 జెఎన్‌టియుకె స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్ బిష్వభూషణ్ హరిచందన్

- 3న ఉక్రెయిన్‌లో చిక్కుకున్న జిల్లా విద్యార్థులు జిల్లాకు చేరుకు న్నారు.

4న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర జల శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ జిల్లాలో పర్యటించారు. ఉమ్మడి జిల్లాలోని దేవీపట్నం మండలం ఇందుకూరుపేట-1 ఆర్‌అండ్‌ఆర్ కాలనీల నిర్వాసితులతో మాట్లాడారు.


మార్చి 9 జెఎన్‌టియుకె స్నాతకోత్సవం ఘనంగ జరిగింది. ఛాన్సలర్ హోదాలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ముఖ్యఅతిథిగా బెల్ పూర్వ సిఎండి, డాక్టర్ వివిఆర్.శాస్త్రి హాజరయ్యారు.

16న కాకినాడలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించి, కలెక్టరేట్‌ను ముట్టడించారు. వీరిని పోలీసులు అడ్డుకున్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్ హాజరయ్యారు.

20. ఆలమూరు మండలం బడుగువాని లంకలో గోదావరిలో స్నానానికి వెళ్లిన ఇద్దరు 14 ఏళ్ల బాలురు హెచ్చు రాహుల్, రొక్కాల రోహిత్ మృతి చెందారు.

మార్చి 28, 29న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయలు నిరసనల తెలిపారు. భారీ ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. రెండు రోజుల పాటు బ్యాంకులు మూతపడ్డాయి.

ఏప్రిల్ 2022



-4న రాష్ట్రంలో కొత్తగా 26 జిల్లాలు ఏర్ప డ్డాయి. కాకినాడ కేంద్రంగా కాకినాడ జిల్లా, అమలాపురం కేంద్రంగా కోనసీమ జిల్లా, రాజ మహేంద్ర వరం కేంద్రంగా తూర్పు గోదావరి జిల్లా ఆవిర్భవించాయి. జిల్లాల ఆవిర్భావ వేడుకలో ఆయా జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

-11న కొత్త మంత్రి వర్గం కొలువుదీరింది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి నలుగురు ఎంఎల్‌ఎలకు కీలక పదవులు దక్కాయి. మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు బిసి సంక్షేమ శాఖను కొనసాగిస్తూనే సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖలు ఇచ్చారు. మంత్రి పినిపే విశ్వరూప్‌ను సాంఘిక సంక్షేమ శాఖ బాధ్యత నుంచి తప్పించి రవాణా శాఖ అప్పగించారు. దాడిశెట్టి రాజాను ఆర్‌అండ్‌బి శాఖ వరించింది. మంత్రి వనితకు కీలకమైన హోమ్ శాఖ బాధ్యతలు అప్పగించారు.

-24న సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ యుటిఎఫ్ చేపట్టిన పోరుగర్జనను అడ్డుకునేందుకు పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఈ నెల 25న సిఎం కార్యాలయం ముట్టడికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో యూనియన్ నాయకులను పోలీసులు ముందస్తుగా గృహ నిర్బంధం చేశారు. పలువురు నాయకులకు ముందస్తు నోటీసులు జారీచేశారు.

మే 2022



అమలాపురంలో ఆందోళనకారులు నిప్పు పెట్టిన మంత్రి విశ్వరూప్ నివాసం

9న బంగాళాఖాతంతో ఏర్పడిన అసని తుపాను కారణంతో తీవ్ర గాలులు వీచాయియి. మే11 వరకూ దీని ప్రభావం కొనసాగింది.

13న కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం మురముళ్లలో మత్స్యకార భరోసా కార్యక్రమాన్ని సిఎం జగన్ ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా సముద్రంలో వేటకు వెళ్లే 1,08,755 మత్స్యకార కుటుంబాలకు రూ.108.75 కోట్లు మీట నొక్కి ఖాతాల్లో వేశారు

18న కోనసీమ జిల్లా పేరును డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాగా మారుస్తూ రెవెన్యూశాఖ ప్రకటన జారీ చేసింది. దీనిపై అభ్యంతరాలు,సూచనలకు 30 రోజుల్లో కలెక్టర్‌కు తెలియజేయాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మే20 వైసిపి ఎంఎల్‌సి అనంత ఉదయభాస్కర్ (అనంత బాబు) మాజీ డ్రైవర్, దళిత యువకుడు సుబ్రహ్మణ్యం అను మానాస్పద స్థితిలో మరణించాడు. ఎంఎల్‌సి కారులోనే సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని ఎంఎల్‌సి అనంతబాబు డోర్‌డెలివరీ చేశారు.

23న దళిత, ప్రజాసంఘాల ఆందోళన మేరకు ఎట్టకేలకు ఎంఎల్‌సి అనంత ఉదయభాస్కర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కాకినాడ స్పెషల్ మొబైల్ జెఎఫ్‌సిఎంకోర్టులో హాజరుపరిచారు. అదేరోజు రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు.

మే24 కోనసీమ పేరుమార్పుపై అమలాపురంలో అల్లర్లు చెలరేగాయి. మంత్రి విశ్వరూప్, ఎంఎల్‌ఎ సతీష్‌ల నివాసాలకు నిరసనకారులు నిప్పుపెట్టారు. ఈ కారణంగా జిల్లాలో మొబైల్ సేవలను నిలిపేశారు. దాదాపు నెలకుపైగా అన్ని నెట్‌వర్క్‌లను నిలిపేశారు.

జూన్ 2022



ఖరీఫ్‌కు నీటిని విడుదల చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

1న ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల్లో పెద్దపులి సంచారం కలకలం రేపింది. దాదాపు నెల రోజుల పాటు ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

1న ముందస్తు ఖరీఫ్ నేపథ్యంలో డెల్టా కాలువలకు జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు నీటిని విడుదల చేశారు.

24 అంబేద్కర్ జిల్లాకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ముందస్తుగా పోలీసులు అమలాపురంలో భారీ ఎత్తున పోలీసు బలగాలతో 144 సెక్షన్ విధించారు.

జులై 2022



జిల్లాలో వరదల ఏరియల్ వ్యూ

9న సిపిఎం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా కన్వీనర్‌గా కారెం వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

12న గోదావరి నదికి వరద పోటు : ఐదు రోజుల పాటు వరద ఉధృతి కొనసాగింది. రికార్డు స్థాయిలో 24.31 లక్షల క్యూసెక్కుల వరదనీటి ప్రవాహం పోటెత్తింది. 242 గ్రామాలు ముంపు బారిన పడ్డాయి. జులై15న సిఎం జగన్ వరద ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. జులై 19 నాటికి వరద క్రమంగా తగ్గుముఖం పట్టింది. జిల్లాలో నలుగురు మృత్యువాత పడ్డారు.

21న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.

26న సిఎం జగన్మోహనరెడ్డి కోనసీమలోని ముంపు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు.

29న కాకినాడ జిల్లా గొల్లప్రోలులో కాపు నేస్తం మూడో విడత పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు.

ఆగస్టు 2022



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లాలో నీట మునిగిన గ్రామం

ఆగస్టు

ఆగస్టు 1.. అనపర్తి మాజీ ఎంఎల్‌ఎ నల్లమిల్లి మూలారెడ్డి (80) కన్ను మూశారు. 52 ఏళ్ల పాటు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఆయన సేవలం దించారు.

ఆగస్టు 4.. రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ పెదపాటి అమ్మాజీ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొనేందుకు సిఎం జగన్మోహనరెడ్డి తుని వచ్చారు.

ఆగస్టు 8.. కామన్‌వెల్త్ క్రీడల్లో అమలాపురానికి చెందిన షటిల్ బ్యాండ్మింటన్ క్రీడాకారుడు రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ బంగారు పతకం సాధించాడు.

ఆగస్టు 12.. గోదావరికి మళ్లీ వరదపోటు ... ఆగస్టు 22 వరకు వరద ఉధృతి కొనసాగింది. డాక్టర్ బిర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 31 మండలాలపై ముంపు ప్రభావం చూపింది.

సెప్టెంబర్ 2022



రావులపాడులో నాటుబాంబులను నిర్వీర్యం చేస్తున్న పోలీసులు

సెప్టెంబర్ 5న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లా రావులపాపాడులో కాల్పుల కలకలం సృష్టించాయి. ఫైనాన్షియర్ గుడిమెట్ల ఆదిత్య రెడ్డిపై కాల్పులు జరిపేందుకు గుర్తు తెలియని ఇద్దరు అగంతకులు విఫలయత్నం చేశారు. గన్ మ్యాగజైన్‌తో పాటు, దుండగులు విడిచి వెళ్లిన బ్యాగ్‌ను, జామర్లను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను పోలీసుల నిర్వీర్యం చేశారు.

సెప్టెంబర్ 6న కాకినాడ రూరల్ మండలం వలసపాకలలోని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న సుమారు 50 విద్యార్థులు మంగళవారం ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో కలకలం రేగింది. విద్యార్థులందరు క్షేమంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సెప్టెంబర్ 12న గోదావరికి మూడోసారి వరద పోటెత్తింది. నాలుగురోజుల పాటు వరద ఉధృతి కొనసాగింది. లంకలు ముంపునకు గురయ్యాయి. ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది

29న రాజమహేంద్రవరంలో సిపిఎం ఆధ్వర్యంలో దేశరక్షణ భేరి బహిరంగ సభ జరిగింది. రాష్ట్రనాయకులు వి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

అక్టోబర్ 2022



జిల్లాలో సాగిన అమరావతి పాదయాత్ర

2న అమరావతి రైతుల పాదయాత్ర నల్లజర్ల మండలం అయ్య వరంలో తూర్పుగోదావరి జిల్లాలోకి అడుగుపెట్టింది. ఈ యాత్రకు జిల్లా టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అక్టోబరు 3వ తేదీ రాత్రి పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రవేశించింది.

11న ... రాజమహేంద్రవరం ఆల్కట్ గార్డెన్స్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ప్రాంతాల్లో డయేరియా ప్రబలి ముగ్గురు మృతి చెందారు.

12న అమరావతి రైతుల మహా పాదయాత్ర ఉండ్రాజవరం వద్ద తిరిగి తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించింది. ఈ యాత్రకు నిడదవోలులో నిరసన సెగ తగిలింది. అక్టోబర్ 21న రామచంద్రపురం వద్ద యాత్రను పోలీ సులు అడ్డుకున్నారు. ఐడి కార్డులు ఉన్నవారే యాత్రలో పాల్గొనాలని డిఎస్‌పి హుకుం జారీ చేశారు. అప్పటి నుంచి యాత్రకు బ్రేకులు పడ్డాయి.

నవంబర్ 2022



రాజమండ్రి స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పిన గూడ్స్ రైల్

4న సిఎం జగన్ కాకినాడ జిల్లా గోకవరం మండల గుమ్మళ్ల దొడ్డిలో పర్యటించారు. ఈ సందర్భంగా అస్సాగో పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టెక్ మహీంద్ర సిఇఒ సిపి గుర్నాని పాల్గొన్నారు.

9న రాజమహేంద్రవరం మెయిన్ రైల్వేస్టేషన్ సమీపంలో తెల్లవారుజామున గూడ్స్‌రైలు పట్టాలు తప్పడంతో 7గంటలపాటు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు.

16న ఏలూరు జిల్లాకు చెందిన కళాకారుల బృందం ప్రయాణిస్తున్న టాటామ్యాజిక్ వాహనం గండేపల్లి మండలం మల్లేపల్లి శివారు వద్ద ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

డిసెంబర్ 2022



రాజమహేంద్రవరంలో మహాసభకు వచ్చిన కార్మికుల ర్యాలీ

1,2న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు, నిడదవోలులో పర్యటించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బహిరంగ సభలలో మాట్లాడారు.

22న రాజమహేంద్రవరంలో సిఐటియు తూర్పుగోదావరి జిల్లా మహాసభ జరిగింది. ముఖ్య అతిథిలుగా రాష్ట్రనాయకులు వి.ఉమామహేశ్వరరావు, ఎవి.నాగేశ్వరరావు హాజరయ్యారు. జిల్లా నూతన కమిటీ ఎన్నికయింది. అధ్యక్షులుగా ఎం. సుందరబాబు, ప్రధాన కార్యదర్శిగా బి.రాజులోవ ఎన్నికయ్యారు.

27న సిఐటియు కాకినాడ జిల్లా మహాసభ పిఠాపురంలో రెండు రోజులపాటు జరిగింది. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీ ఎన్నికలో జిల్లా అధ్యక్షులుగా దువ్వా శేషబాబ్జి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.రాజ్‌కుమార్ ఎన్నికయ్యారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - మామిడికుదురు



నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

రైతు సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం కృషి చేయాలని ఎంపీ చింతా అనురాధ అన్నారు. నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకారానికి ఆమె విచ్చేశారు. ముందుగా చైర్మన్ నక్కాకష్ణవేణ పోతవరం నుంచి, వైస్ చైర్మన్ కొమ్ముల సత్యామణి పెదపట్నంలంక నుంచి ఊరేగింపు గా ప్రమాణస్వీకారానికి విచ్చేశారు. మార్కెటింగ్ శాఖ అధికారులు పాలకవర్గం సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎంఎల్‌ఎ తనయుడు వికాస్, రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాద్, అంబాజీపేట ఎఎంసి చైర్మన్ వేటుకూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవా హైక్రాస్ ధరల ప్రకటన

ప్రజాశక్తి - అమలాపురం

టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) శుక్రవారం తమ నూతన ఇన్నోవా హైక్రాస్ ధరలను వెల్లడించింది. టయోటా విడుదల చేసిన ఈ నూతన వాహనం రూ.18, 30,000 నుంచి రూ.28,97,000 (ఎక్స్ షోరూమ్)లో లభిస్తుందనీ, ఈ సరికొత్త కారును నవంబర్‌లో విడు దల చేయడంతో పాటుగా బుకింగ్స్ కూడా ప్రారంభించిందని టికెఎం సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ ఒక ప్రకటనలో తెలిపారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - అమలాపురం

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు జిల్లాలోని వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హిమాన్ను శుక్లా తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి అవసరమైన 8 ప్రాముఖ్యత అంశాల పై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పీడీ ఐసిడిఎస్ జివి.సత్యవాణి, డిఎంహెచ్ఒ దుర్గారావు దొర, డిఇఒ ఎన్‌వి.రవి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

'వాకులరాజు' సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి- రావులపాలెం

అభివృద్ధిలో రావులపాలెం గ్రామాన్ని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన మాజీ సర్పంచ్ సఖినేటి వాకులరాజు సేవలు ప్రశంసనీయమని పలువురు కొని యాడారు. వాకులరాజు 100వ జయంతి సందర్భంగా వేణు గోపాల క్షత్రియ సంఘం, రావులపాలెం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో వాకులరాజు శతాబ్ది ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్ఇబి ఆధ్వర్యంలో వాహనాల వేలం

ప్రజాశక్తి - ఆలమూరు

వివిధ నేరాల్లో పట్టుబడిన వివిధ రకాల 19 ద్విచక్ర వాహనాలను ఆలమూరు ఎస్ఇబి స్టేషన్ వద్ద వేలం నిర్వహించగా రూ. 3,97,200 ఆదాయం సమకూరిందని ఎస్ఇబి సిఐ కె.శ్రీధర్, ఎస్ఐ రాంబాబు శుక్రవారం తెలిపారు. అలాగే ఈనెల 12న 17 వాహనాలకు వేలం నిర్వహించగా రూ.2,63,800 లభించిందన్నారు.

విద్యార్థినులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం



ట్యాబ్‌అందజేస్తున్న సర్పంచ్ సుజాత

వెలంపాలెం బాలికల గురుకుల పాఠశాల్లో శుక్రవారం 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు శుక్రవారం ట్యాబ్ లు సర్పంచ్ టేకుమూడి సుజాత పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యను విద్యార్థులకు అందించాలని ఉచితంగా ట్యాబ్ లను అంద చేస్తోందన్నారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మంగాదేవి, వైసిపి నాయకులు టేకుముడి సత్యనారాయణ.ఎంపిటిసి సభ్యురాలు తుమ్మూరి సుబ్బలక్ష్మి, సొసైటీ చైర్మన్ పలివెల నాగరాజు, చప్పిడి శివ, వెన్నపు ధనరాజు, వేమవరపు రాంబాబు, ఖలీజ ఫాతిమా, పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-అంబాజీపేట



సచివాలయ నూతన కమిటీ

మండల గ్రామ సచివాలయ ఉద్యోగుల కార్య వర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది.సంఘం అధ్యక్షునిగా ఎ.అశోక్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కెవిడి.ఫణి కుమార్, అనంతలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్‌గా నరేష్, సాయిలు, జనరల్ సెక్రటరీగా రాజు, జాబెజ్ శాస్త్రిలు, వర్కింగ్ సెక్రటరీగా రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా రమేష్, మాధురి, ట్రెజరర్‌గా ఎమ్.రవితేజ, మహిళా సెక్రటరీగా సరోజినీ, ఇతర సభ్యులుగా ఎన్నుకున్నారు. మండల సచివాలయ ఉద్యోగులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

డాక్టర్ కోటేశ్వరరావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రామచంద్రపురం



కోటేశ్వరరావున్నసన్మానిస్తున్న సతీష్

సూర్య ప్రాథమిక కంటి ఆస్పత్రి అధినేత డాక్టర్ డి.కోటేశ్వర రావు సేవలు అభినందనీయమని హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ అన్నారు. హసన్‌బాదలో ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులకు సర్పంచ్ శుక్రవారం ఉచితంగా కళ్ల ద్దాలు పంపిణీ చేశారు. గ్రామంలో డాక్టర్ డి.కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ఈ నెల 29న జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి కంట శస్త్రచికిత్సలు నిర్వహించారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన కోటేశ్వరరావును సర్పంచ్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం.రమణ, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకట లక్ష్మీ, అగ్రికల్చర్ అసిస్టెంట్ ధరణి, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు



వినతిపత్రం అందజేస్తున్నదృశ్యం

వివిధ కారణాలతో తొలగించిన పేదల పింఛన్లను పునరుద్ధరించాలని సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపిడిఒ కారుపల్లి వెంకటేశ్వరరావు కు సర్పంచ్‌లు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమలో సర్పంచ్‌లు తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు, జాలెం రమణకుమారి, చెల్లుబోయిన రామ శివ సుబ్రహ్మణ్యం, సుందరనీడి రాజేష్ కుమార్, గుబ్బల దుర్గ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న ఎంపిడిఒ రాజు

సచివాలయ ఉద్యోగినికి సాయం

ప్రజాశక్తి - మండపేట

తాపేశ్వరం సచివాలయం-2 లో ఎఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న మెట్టి సత్యవతి బోన్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఈ విషయం తెలిసి రూరల్ సచివాలయ ఉద్యోగులు, మండల పరిషత్ కార్యాలయం నుంచి వైద్య ఖర్చులు నిమిత్తం ఆమె కుమారునికి శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు చేతుల మీదుగా రూ.55,000 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో రూరల్ సచివాలయ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు ఎస్. దొరబాబు, ఉపాధ్యక్షురాలు బి.పద్మప్రియ, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఆహ్వానం

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం మహిపాలవీధిలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు జరగనున్నాయి. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రావాల్సిందిగా ప్రముఖులకు ఆహ్వానించారు. శుక్రవారం దేవస్థానం చైర్ పర్సన్ దూడల విరీతదేవి, ధర్మ కర్తలమండలి సభ్యులు నడింపల్లి వర్మ, దూడల ఫణి తదితరులు కలెక్టర్ హిమాన్న శుక్లా, మంత్రి పినిపే విశ్వరూప్ లను ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

రత్నగిరిపై అభివృద్ధి పనులకు ట్రస్ట్ బోర్డ్ ఆమోదం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు ట్రస్ట్ బోర్డ్ ఆమోదం లభించింది. కొండపైన శుక్రవారం ట్రస్ట్ బోర్డు సమావేశం హాలులో చైర్మన్ ఐవి రోహిత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దేవస్థానం ఇఒ మూర్తి పాలన, వివిధ అభివృద్ధి నిర్మాణ పనులకు సంబంధించిన 11 అంశాలను చైర్మన్ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. వచ్చే నెలలో జరిగే భోగి మహోత్సవాలను రూ.2.5 లక్షల వ్యయంతో అలాగే రూ.2.84 లక్షల వ్యయంతో, జనవరి రెండో తేదీన వచ్చే ముక్కోటి ఏకాదశి సంబరాలు వైభవంగా నిర్వహించడానికి అయ్యే ఖర్చును ఆమోదించారు. కొండపైన 35 సత్రం వద్ద పార్కింగ్ ఏరియాలో రూ.18.75 లక్షల వ్యయంతో రూఫ్‌షెడ్ నిర్మాణ పనులకు సంబంధించిన అంశాన్ని ఆమోదించారు. సత్యగిరి కొండ పైన 138 సత్రం గదుల్లో ఫర్నిచర్ ఏర్పాటు చేసేందుకు అంచనాలు వేసేందుకు ఇ పెక్యూర్ టెండర్ అంశాన్ని ఆమోదించారు. ఆ కొండమీద వేద పాఠశాల వద్ద రూ.6.75 లక్షల వ్యయంతో నిర్మించే గోడ నిర్మాణ పనులకు, డిసెంబర్‌లో స్వామివారి ఆదాయ వ్యయాలు, అన్నదానానికి సంబంధించిన ఆదాయ, వ్యయాల అంశాన్ని ఆమోదించారు. సమావేశంలో బోర్డుసభ్యులు ఇంజనీరింగ్ అధికారులు ఏఈఇలు, పి.ఆర్.ఓ డివిఎస్ కృష్ణారావు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థిని సత్కరిస్తున్న కరస్పాండెంట్ వేణి, ప్రిన్సిపాల్, ప్రజాప్రతినిధులు

ఘనంగా శ్రీ విద్యాసంస్థల వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పట్టణంలోని శ్రీ విద్యాసంస్థల వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నత్యాలు, వెస్టన్ నత్యాలు అలరించాయి. వివిధ క్రీడలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యా సంస్థలో చదివి నేషనల్ లా యూనివర్సిటీలో ప్రవేశం పొందిన గంప నందిని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు పొందిన విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ టి.వి. వేణి మాట్లాడుతూ తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు కలలను సాకారం చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు ఎవి రమణ, వైసిపి సీనియర్ నేత బొదిరెడ్డి గోపి, మార్కొండ శేషగిరి రావు, సంస్థ ప్రిన్సిపాల్ టి దమయంతి, డైరెక్టర్ తిరగటి వీరన్న, హెచ్‌ఎం జె శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - జగ్గంపేట, సామర్లకోట, రాజానగరం

లోకేష్ వచ్చే నెలలో ప్రారంభిస్తున్న పాదయాత్రను దిగ్విజయం చేయాలని మాజీ ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ శుక్రవారం విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. లోకేష్ 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్రలో భాగంగా వచ్చే సంవత్సరం జనవరి 27 నుంచి మొదలుపెట్టనున్న కార్యక్రమానికి యువత పాదం కలపాలని కోరారు. సమావేశంలో మారిశెట్టి భద్రం జీనిమని బాబు టౌన్ అధ్యక్షుడు రాంబాబు, ఎస్సీ,ఎస్ అప్పలరాజు పాల్గొన్నారు. సామర్లకోట టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం ఎంఎల్ఏ నిమ్మకాయల చిన రాజప్ప పిలుపునిచ్చారు. లోకేష్ పాదయాత్రకు మద్దతుగా శుక్రవారం సాయంత్రం స్థానిక మఠం సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి రాజప్ప, రాజా సూరిబాబు రాజు నివాళులర్పించారు. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేర నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తి వెంకటేష్ పిలుపునిచ్చారు. స్థానిక సూర్యారావుపేలో ఎన్‌టిఆర్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆన మాట్లాడుతూ జనవరి 27న కుప్పం నుంచి లోకేష్ యాత్ర మొదలవుతుందన్నారు. దీన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.చంటిబాబు, కె.రాయుడు, ఎన్.వెంకన్న, సిహెచ్.పద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై 'శ్రీచైతన్య' ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ శ్రీ చైతన్య స్కూలు విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా నిర్వహించిన ఈ ర్యాలీ మోరంపూడి జంక్షన్ నుంచి శ్యామలా సెంటర్ వరకూ సాగింది. ప్రిన్సిపల్ జివివిఎస్‌ఎన్.శర్మ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ హబీబ్ పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ రూల్స్, సిగ్నల్స్‌కు అర్థాలు, డ్రైవింగ్ చేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎజిఎం యలమంచిలి నాగేంద్ర శ్రీనివాసు మాట్లాడుతూ మైనర్లు బైకులు, కార్లు నడపకూడదని తెలిపారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించేవారంతా తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం రీజనల్ ఇన్‌ఛార్జి శివజ్యోతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి.శైలజ, డీన్ ఎస్‌కె.రుబీనా, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు



చెక్కును చూపుతున్న వీరవెంకటసత్యనారాయణ

తొక్కిసలాట మృతులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - నిడదవోలు, పెరవలి

కందుకూరు తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు నిడదవోలు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కె.వీరవెంకట సత్యనారాయణ రూ.4లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. శుక్రవారం పెండ్యాలలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొక్కిసలాట ఘటన తనను తీవ్ర కలతకు గురిచేసిందన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.50వేల చొప్పున 8 కుటుంబాలకు రూ.4 లక్షల సాయం అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనపర్తి జయ, వాకలపూడి వెంకటరత్నం, దాము పాల్గొన్నారు.

తన భూమిని ఇప్పించాలని వేడుకోలు

ప్రజాశక్తి - సీతానగరం

కబ్జాదారుల నుంచి తన భూమిని ఇప్పించాలని రాజానగరం మండలం పాతూరు శ్రీకృష్ణపట్నానికి చెందిన దళిత మహిళ పోలిమాటి మంగ అధికారులను కోరుతోంది. కొంత మంది తప్పుడు రిజిస్ట్రేషన్లతో తన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని వాపోయింది. ఈ మేరకు ఆమె సీతానగరం పోలీస్ స్టేషన్, పంచాయతీ కార్యాలయాల్లో ఫిర్యాదు చేశారు. స్థలం స్వాధీనం చేసుకునే సందర్భంలో వివాదం పెరగడంతో పోలీసులు, పంచాయతీ కార్యాలయం జోక్యం చేసుకుని ఇరువురి దస్తావేజులు పరిశీలించారు. ఆ స్థల యజమాని పోలిమాటి మంగ నుంచి ఎవరికి విక్రయం జరిపారో తేల్చాల్సి ఉంది. రాజానగరం, సీతానగరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండు రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయనేది అంతుపట్టని రహస్యంగా ఉంది.

నాడు-నేడు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని గోపాలపురం ఎంపిపి పాఠశాలలో రూ.20 లక్షలతో చేపట్టే నాడు-నేడు పనులకు ఎంపిపి సుంకర శ్రీవల్లి శుక్రవారం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వీరబాబు, సర్పంచ్ దారా రామకష్ణ, వైస్ సర్పంచ్ నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి మడికి మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు గణనీయంగా తగ్గాయి

- వార్షిక నివేదికలో ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు వెల్లడి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

2022 సంవత్సరంలో నేరాలు గణనీయంగా తగ్గాయని జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం వార్షిక నివేదికపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాకినాడ జిల్లా ఎస్పీ ఎం. రవీంద్రనాథ్ బాబు తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, మహిళా పోలీసు సేవల సమర్థవంతమైన నిర్వహణ, పీడీ యాక్ట్ ప్రయోగం, నాటు సారాపై దాడులు, తీసుకున్న చర్యల వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. 2021 లో 8,869 కేసులు నమోదు కాగా, 2022లో 8481 కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు 346 నమోదు కాగా, ఈ ఏడాది 303 కేసులు నమోదైనా యన్నారు. 2021లో 555 రోడ్డు ప్రమాదాలు జరగ్గా ఈ సంవత్సరం 534 కేసులు నమోదయ్యాయన్నారు. 2021 లో 108 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 81 కేసులు నమోదయ్యాయన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహణ, బ్లాక్ స్పాట్ ల ఐడెంటిఫికేషన్, రెక్టిఫికేషన్, ప్రమాద సమయాలను గుర్తించి ఆ సమయాల్లో పోలీసు నిఘా, ఎన్ ఫోర్సుమెంట్ పెంచడం జరిగిందన్నారు. గ్రామ సందర్శనలు, నేర ప్రభావిత ప్రదేశాలను గుర్తించి నిఘా ఉంచడం, ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, జిల్లా రివ్యూ మీటింగులు, నేరస్తుల పట్ల కఠినమైన చర్యలు చేపట్టడంతో ఎస్సీ, ఎస్టీలపై జరిగే నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు.

మహిళలపై వేధింపులకు సంబంధించి 2021లో 820 కేసులు, 2022 లో 844 కేసులు నమోదు అయ్యాయన్నారు. యాప్ డౌన్లోడ్ కోసం ప్రజాశక్తి జర్గంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం వల్ల ఇప్పటి వరకు దిశ మొబైల్ యాప్ ను 10,14,429 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఎస్ఓ ఎస్ ద్వారా 13,871 ఫోన్ కాల్స్ రాగా 1,284 కాల్స్ పైన తక్షణ చర్యలు తీసుకొని అందులో 83 కంప్లయింట్స్ పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

2021 లో 27 హత్య కేసులు నమోదు కాగా, 2022లో 32 కేసులు నమోదయ్యాయన్నారు. గతేడాది రాత్రి ఇంటి దొంగతనాల కేసులు 111 నమోదు కాగా ఈ సంవత్సరం 108 కేసులు నమోదయ్యాయన్నారు. గతేడాది పగలు ఇంటి దొంగతనాల 17 నమోదు కాగా, ఈ ఏడాది 24 కేసులు నమోదయ్యాయన్నారు. చేధించిన చోరీ కేసుల శాతం 2020లో 46శాతం, 2021లో శాతం 45 శాతం, ఈ ఏడాది 59శాతంగా వుందన్నారు. 2020 లో చోరీ సొత్తు రికవరీ 46 శాతం, 2021లో 43 శాతం, ఈ సంవత్సరం 52శాతంగా వుందన్నారు. అత్యాచారం, పోక్సో కేసులపై ప్రత్యేక దష్టి పెట్టడం ద్వారా గతేడాది 4,268 కేసులలో కోర్టు తీర్పులు రాగా 1,893 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయన్నారు. ఈ సంవత్సరం 7,170 కేసులలో కోర్టు తీర్పులు రాగా 4,263 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయన్నారు. ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా అక్రమ సారా తయారీ, రవాణా, అమ్మకం చేసే వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాలు చేపట్టి పరివర్తన తీసుకువచ్చి పునరావాస కార్యక్రమాలు చేపట్టామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

ఈ సంవత్సరం 812 పేకాట, కోడిపందాల కేసుల్లో 2,820 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.39,85,172 సొత్తును, 595 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నామన్నారు. 2021 లో 63 గంజాయి రవాణా కేసులు నమోదు కాగా, 194 మందిని అరెస్ట్ చేసి 62 వాహనాలను, 15,727 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోగా ఈ ఏడాది 34 గంజాయి రవాణా కేసులు నమోదు కాగా, 94 మందిని అరెస్ట్ చేసి 33 వాహనాలను, 6,687 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈనెల 23న కిర్లంపూడి వద్ద ఏలూరు రేంజ్ పరిధి లో ఉన్న ఆరు జిల్లాలకు సంబంధించి 457 క్రిమినల్ కేసులలో స్వాధీనం చేసుకున్న 66,541.9 కేజీల గంజాయిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 191 గుట్కా కేసులలో 217 మందిని అరెస్టుచేసి, రూ.90,04,638 విలువ కలిగిన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. 2,537 కేసుల్లో 52,229 లీటర్ల నాటుసారాను కాకినాడ జిల్లా తిమ్మాపురం పరిధిలో నేమాంలో ధ్వంసం చేశామన్నారు. 275 కేసులలో 962.39 లీటర్ల బెల్లం వూటను ధ్వంసం చేసినట్టు తెలిపారు.

నేరాలు-ఘోరాలు

హత్యాయత్నం కేసులో ముగ్గురికి జైలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గంగనాపల్లికి చెందిన ముమ్మిడి రాజబాబు తో సహా మరో ఇద్దరికి ఐదు ఏళ్ల చొప్పున జైలు శిక్ష విధిస్తూ కాకినాడ ప్రిన్సిపల్ సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి ఎస్. శ్రీనివాసరావు గురువారం తీర్పు చెప్పారు. కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లికి చెందిన దుప్పలపూడి సత్యనారాయణపై గంగనాపల్లికి చెందిన ముమ్మిడి రాజబాబు, అతని డ్రైవర్ కోన వీర బాబు, తదాల వీరబాబు కలిసి 2012 నవంబర్‌లో గునపంతో పొడిచి, రాడ్లుతో మోకాళ్ళపై కొట్టడంతో కాళ్లు విరిగిపోయాయి. దీంతో సత్యనారాయణను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. దేవాలయ భూములు విషయంలో పరస్పరం నిమిత్తం కొంత భూమిని పేదలకి ఇచ్చి మరికొంత భూమి దేవుడికి ఉంచుదామని సత్యనారాయణ చెప్పారు. దీనితో ముమ్మిడి రాజబాబు మరో ఇద్దరు వ్యక్తులు సత్యనారాయణపై దాడి చేశారు. ఇంద్రపాలెం పోలీసులు నమోదు చేసిన సెక్షన్ 307 కేసును నేరం రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేశారు దీంతో ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో పెట్టిన పోలీస్ కేసులో న్యాయం జరగ లేదంటూ సత్యనారాయణ ముమ్మిడి రాజబాబు మరో ఇద్దరిపై కాకినాడ ప్రిన్సిపల్ సెషన్ కోర్టులో న్యాయ వాది ద్వారా ప్రైవేట్ కేసు వేశారు. ఈ ప్రైవేటు కేసులో ముగ్గురిపై నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి ఐదుఏళ్ల చొప్పున జైలు, ఒక్కొ క్కరికి ఐదువేల చొప్పున జరిమానా విధిస్తూ కాకినాడ ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి ఎన్.శ్రీనివాస రావు గురువారం తీర్పు చెప్పారు.

పాన్ షాపులపై దాడులు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం నీలాద్రిరావు పేట, తాళ్లూరు, మల్లేపల్లి, గండేపల్లి, మురారి గ్రామాలలో నేషనల్ హైవేకి ఇరువైపులా ఉన్న దాబాలపై ఎస్ఇబి అధికారులు దాడులు నిర్వహించారు. తాళ్లూరులో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి 10 మద్యం సీసాలు, మల్లేపల్లి సంతమార్కెట్‌లో ఒకరిని అరెస్టు చేసి అతని వద్ద నుండి నాలుగు మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఎస్.ఈ.బి ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, సూపరింటెండెంట్ అజయ్ కుమార్ సింగ్, సిఐ సునీల్ కుమార్, ఎస్ఐ సతీష్, ఆర్ మోహన రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు గొల్లలరేవు వద్ద నిర్వహించిన తనిఖీల్లో పిఠాపురానికి చెందిన ఆర్.సంతోష్, జే.వీరబాబు వద్దనుండి 150 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ. జే.వి.భవాని తెలిపారు. దాడుల్లో ఎస్ఐ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశాన వాటికలపై వినతులు ఇవ్వాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్మశాన సమస్యలపై వచ్చే సోమవారం జరుగనున్న తహశీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో మండలంలో వివిధ గ్రామాల ప్రజలు స్మశాన వాటిక సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్మశానాలు లేనివారికి జీ. వో. నెంబర్ 1235 ప్రకారం స్మశాన వాటికలకు స్థలాలు కొనుగోలు చేసి ఇవ్వాలని జీవో జారీ చేసిందన్నారు. ఈ జీవోను ఉపయోగించుకుని మండలంలోని ఎస్సీ, బీసీ గ్రామాల్లోని స్మశాన స్థలాలు లేని గ్రామస్తులు, స్మశానాలకు సరైనటువంటి దారులు లేని వారు రాత పూర్వకంగా అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట దుప్పి అదృష్ట దీపుడు, మంద నక్క తణుకు రాజు, ఎన్. త్రిమూర్తులు ఉన్నారు.

ఉత్సాహంగా పోలీస్ సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక పాదగయ సెంటర్ వద్ద గల పోలీస్ గ్రౌండ్లో సంక్రాంతి క్రీడా సంబరాలలో భాగంగా శుక్రవారం వాలీబాల్, స్త్రీ,పురుషులకు కబడ్డీ పోటీలు జరిగాయి. వాలీబాల్ విజేతలుగా గొల్లప్రోలు, ఎఫ్.కె పాలెం, జగ్గయ్య చెరువు జట్టు, కబడ్డీ పోటీల్లో ఆదర్శ ఇంజనీరింగ్ కాలేజ్, హార్వెస్ట్ స్కూల్, కుమారపురం, ఆర్‌ఆర్‌బిహెచ్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజేతలుగానిలి చారు. వీరికి పిఠాపురం సిఐ వైఆర్‌కే శ్రీనివాస్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

సిఎం జగన్‌పై చంద్రబాబు దుష్ప్రచారం తగదు...

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సిఎం జగన్మోహన్‌రెడ్డిపై చంద్రబాబు దుష్ప్రచారం తగదని మాజీ మంత్రి జిల్లా వైసిపి అధ్యక్షులు కాకినాడ రూరల్ ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబు అన్నారు. శుక్రవారం స్థానిక రమణయ్యపేట హాల్‌లో ప్రతి ఇంటికి వైసిపి కన్వీనర్లు పార్టీ నాయకులతో కన్నబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంపీ వంగ గీత, నియోజవర్గం పరిశీలకులు దున్న జనార్దన్‌రావు, నియోజక వర్గ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ పాల్గొన్నారు. కన్నబాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని కన్వీనర్లు గ్రామ సారథులు నియామకం చేపట్టనున్నట్టు తెలిపారు. వీళ్ళందరూ వచ్చే జనవరి నుండి ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇచ్చే వాలంటీర్లతో కలిసి పనిచేయాలని సూచించారు. ముందస్తుగా కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజానీకానికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ జి.శ్రీను, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ బోర్డు సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ కృతికా శుక్లా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శుక్రవారం సమావేశం నిర్వహించారు. గత బోర్డు మీటింగులో ప్రతి పాదించిన అంశాలను కలెక్టరు సమీక్షించారు. కమాండ్ కంట్రోల్ సెంటరును త్వరలోనే పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చే అంశంతో పాటు స్మార్ట్ సిటీకి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టరు సూచనలు చేశారు. సమావేశంలో స్మార్ట్ సిటీ కార్యాలయం నుంచి స్మార్ట్ సిటీ ఎండీ, కమిషనర్ కె. రమేష్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈఎన్ సీ ఆనందరావు, పురపరిపాలనా శాఖ రీజనల్ డైరెక్టర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, స్మార్ట్‌సిటీ ఎస్‌ఈ వెంకట్రావు, కంపెనీ సెక్రటరీ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

ఫోటో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక కాకినాడ గాంధీభవన్‌లో నిర్వహించారు. గౌరవ అధ్యక్షునిగా పొన్నగంటి శ్రీనివాస్, అధ్యక్షునిగా తోట సూర్య సుబ్బారావు, కార్యదర్శిగా సయ్యద్ ఖమురు, కోశాధికారిగా పేపకాయల వీరభద్రరావు, ఉపాధ్యక్షులు అడబాల రాజేష్, కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



పతకాలు సాధించిన విద్యార్థుల బృందం

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

కోనసీమ చిత్ర కళా పరిషత్ ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ బాలల చిత్రలేఖనం పోటీలలో పాలగుమ్మి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి 16 బంగారు, 3 రజత పతకాలు సాధించారని హెచ్‌ఎం కె.నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను చిత్రలేఖనంలో ప్రోత్సహించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నాగేశ్వరరావు, చిత్రలేఖన ఉపాధ్యాయుడు పి. నరసింహ చంద్ర కుమార్‌లకు విశ్వగురు అవార్డు లభించింది. ఈ సందర్భంగా వీరిని జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి రామ గోపాల్, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ కుడుపూడి యోగీశ్వరి, ఎంపిటిసి సభ్యురాలు పాలగుమ్మి విజయ, గ్రామ సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి తదితరులు అభినందించారు.

సహజ వాయువుల పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - మండపేట

ఏడిద గ్రామంలో గెయిల్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బుర్రకథలో గొర్రెల రాము, కష్ణ తదితరులు సహజ వాయువు పైపులైన్లు, యంత్రాలు, హెచ్చరిక బోర్డులు, చిహ్నాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని వివరించి గ్రామ ప్రజలకు వివరించి తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి -అయినవిల్లి

ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. గురువారం వెలువలపల్లి గ్రామంలో సచివాలయ పరిధిలో గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్‌ఎ ప్రతి గడపకూ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ అక్కడికక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ సర్పంచ్ బొంతు మణి అధ్వరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీతో ఉపాధి

ప్రజాశక్తి-రాజోలు

ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం కింద పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి పొందవచ్చునని డిఆర్‌డిఎ వైఎస్‌ఆర్ క్రాంతిపథం ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.శివ శంకర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం రాజోలులోని మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈ పథకంపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎపిడి ఎం.ఎం.జిలాని మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్దీకరణ పథకం ద్వారా లబ్ధిదారులు 10 శాతం పెట్టుబడి, 90శాతం బ్యాంకు ద్వారా రుణ సదుపాయం, రుణంలో 35 శాతం ప్రభుత్వ సబ్సిడీ అందిస్తారన్నారు. శిక్షణ కార్యక్రమనికి రాజోలు, సఖినేటిపల్లి, మలికిపురం, పి.గన్నవరం, మామిడికుదురు మండలాలకు చెందిన లబ్ధిదారులకు పలు అంశాలపై ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి ట్రైనర్ తాడిమళ్ల చరణ్ సంజీవ్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎపిఎంలు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

లంక భూముల పరిశీలన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలం ర్యాలీ గ్రామం పరిధిలోగల పెరుగు లంక భూములను కొత్తపేట ఆర్‌డిఒ ముక్కంటి శుక్రవారం పరిశీలించారు. ఎస్‌సి సోసైటీకి సంబంధించిన సభ్యులు గత ఆరేళ్ల నుంచి సుమారు 127 ఎకరాలు డి పట్టా పొంది భూమిని సాగు చేస్తున్నారు. రిపోర్ట్ తయారు చేసి ఉన్నత అధికారులకు నివేదించి పట్టాలు అందజేస్తామన్నారు. అలాగే ఎన్నో ఏళ్ళు గా పట్టాలకు నోచుకోని చక్కిడాయల చెరువు, రేవడి పుంత రోడ్డు లో గల 3 ఎకరాలు అలాగే ఆకులమ్మ గుడి దగ్గర ఉన్న 5 ఎకరాలు నిరుపయోగంగా ఆయన దష్టికి తీసుకు వచ్చా రు. కార్యక్రమంలో ఎపి ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, తహశీల్దార్ డివిఎన్.అనిల్ కుమార్, ఆర్ఐ భవాని పాల్గొన్నారు.

సారా కేసులో మూడేళ్ల జైలు , జరిమానా

ప్రజాశక్తి -ఆత్రేయపురం

సారా కేసులో నిందితునికి మూడేళ్ల జైలు, రూ. పది వేలు జరిమానా విధిస్తూ కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టు న్యాయమూర్తి ఎం.భాస్కరరావు శుక్రవారం తీర్పునిచ్చారు. కొత్తపేట ఎస్ఇబి సిఐ మద్దాల శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని వద్దిపర్రు గ్రామానికి చెందిన అత్తిలి శ్రీను 2020 సంవత్సరంలో ఐదు లీటర్ల సారా విక్రయిస్తూ పట్టుబడ్డాడు. అప్పట్లో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా పూర్వాపరాలు పరిశీలించగా నేరం రుజువు కావడంతో పై విధంగా న్యాయమూర్తి తీర్పునిచ్చారన్నారు. అలాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్.ఆనంద్ వాదించారని సిఐ తెలిపారు.

50 మందికి దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - మండపేట

పట్టణంలో బస్టాండ్, కలవపువ్వు, రాజారత్న జంక్షన్ లలో పలు దుకాణాలు, ఖాళీ స్థలాలను ఆశ్రయంగా చేసుకుని నిద్రిస్తున్న నిరాశ్రయులకు తాతపూడి సుధీర్ తన స్నేహితుడు శ్రీనివాస్ తో కలిసి గురువారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేశారు. చలికి వారు పడుతున్న ఇబ్బందులు నేపథ్యంలో సుమారు 50 మందికి నిరాశ్రయులకు దుప్పట్లు అందించినట్లు సుధీర్ తెలిపారు.

ప్రతి ఒక్కరికీ ఓటు గుర్తింపు కార్డు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పద్దెనిమిదేళ్లునిండిన ప్రతి ఒక్కరికీ ఓటు గుర్తింపు కార్డు వచ్చే విధంగా చర్యలుచేపట్టాలని, కొత్తపేట ఆర్‌డిఒ ముక్కంటి అన్నారు. శుక్రవారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డివిఎన్.అనిల్ కుమార్, బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ ఓటు గుర్తింపు కార్డుకు ఆధార్‌అనుసంధానం, పేర్లు, చిరునామా మార్పులువంటి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు ఒకే వ్యక్తికి రెండు వేరు వేరు ప్రదేశాల్లో రెండుఓటు గుర్తింపు కార్డులు కలిగి ఉండడం, వేరు వేరు పేర్లు గల వ్యక్తులకు ఒకే వ్యక్తి ఫొటో ఉడడం వంటి సవరణలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మాధురి, ఆర్ఐ భవాని, విఆర్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

పథకాల్లో కోత విధించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

పేదలకు అందిస్తున్న పథకాల్లో కోతలువిధించడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం నేలటూరు, వల్లూరు లో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా పింఛన్లు తొలగిస్తున్నారంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చెందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రుద్రాక్షల సోమేశ్వరరావు, అల్లం సత్యవతి, చల్లా శ్రీనివాస్, పుట్ట దొరబాబు, దాసి మీనా కుమారి, ఈశ్వరరావు, వల్లూరు వీరబాబు తదితరులు, పాల్గొన్నారు.

'యువగళం' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27 నుంచి యువగళం పేరిట మొదలుపెట్టనున్న పాదయాత్రను విజయవంతం చేసేందుకు సన్నద్ధం కావాలని అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. సన్నవిల్లిలో శుక్రవారం టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆనందరావు మాట్లాడారు.

సచివాలయాల సిబ్బందితో సమీక్ష

ప్రజాశక్తి - ఆత్రేయపురం

సచివాలయల సిబ్బందితో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నాతి బుజ్జి వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల కొరకు ఇకెవైసి, ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం, నాడు- నేడు పనుల ప్రగతి, హౌసింగ్ నిర్మాణాల ప్రగతి, సచివాలయ సిబ్బంది చేయవలసిన పాఠశాలలు, అంగన్ వాడీల పరిశీలనలు, వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక పెంపు, తదితర అంశాలపై ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, ఎఎన్‌ఎంలతో సమీక్షించారు. సమావేశంలో మండల విద్యాశాఖాధికారి పివి.ప్రసాదరావు, హౌసింగ్ ఎంఇఈ వెంకటరెడ్డి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు కృషి చేయాలని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొమ్మనాపల్లిలో ఎంఎల్‌ఎ ఆధ్వర్యంలో వాలంటీర్లకు, నూతన సచివాలయం కన్వీనర్లతో సమావేశం జరిగింది. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ముగ్గురు సచివాలయ కన్వీనర్లు మరియు వాలంటీర్లు ఒకరికొకరు సమన్వయంతో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్ళాలన్నారు. జనవరిలో 50 నుండి 70 ఇళ్లకు కలిపి గృహ సారథులను మరో ఇద్దరిని ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ అనురాధ, ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకులు అను బాబు, తదితరులు పాల్గొన్నారు. **రాజోలు** సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సారథులు వైసిపి కోసం పనిచేయాలని రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాదరావు పేర్కొన్నారు. శుక్రవారం మలికిపురంలో మండల గ్రామ వాలెంటీర్లు, కొత్తగా నియమితులైన జగనన్న సచివాలయం కన్వీనర్లు సంయుక్త సమావేశం నిర్వహించారు. **కపిలేశ్వరపురం** గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని మండపేట నియోజకవర్గ వైసిపి ఇంఛార్జి, ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు కోరారు అంగర గ్రామంలో వైభవ వెంకటేశ్వర స్వామి వారిఆలయంవద్ద గ్రామ వాలంటీర్ లు, కన్వీనర్ లతో నిర్వహించారు.

పాడి రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్‌ఆర్ చేయూత ద్వారా లబ్ధి పొందిన మహిళా పాడి రైతులకు సరైన అవగాహన కల్పించి పాడి పశువులను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని పశుసంవర్ధక శాఖ ఆలమూరు ఎడి డాక్టర్ ఎల్.అనిత అన్నారు. ఆలమూరు పశు వైద్యశాల నందు శుక్రవారం ఆలమూరు కపిలేశ్వరపురం మండలాలకు చెందిన పశు వైద్యులు, సిబ్బందితో ఆమె ఆధ్వర్యంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. వెటర్నరీ ఎడి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సహకార సంఘాల ద్వారా మహిళా గ్రూపులు ఏర్పాటు చేసి వారి వద్ద నుండి పాలవెల్లువ కార్యక్రమం ద్వారా పాల ఉత్పత్తిని పెంపొందింపచేయాలన్నారు.